# <u>ప్రెస్ నోట్</u>

పోలీస్ డిపార్ట్మెంట్, భూపాలపల్లి
తేదీ: 23-02-2025

**Cr.No.117/2025, U/s 191(2), 191(3),61(2),126(2),103(1) r/w 190 BNS**

## *మృతుడు వివరాలు*:

నాగవెల్లి రాజలింగమూర్తి,S/o: రాజమౌళి, వయస్సు 50 Yrs,నివాసం: రెడ్డి కాలనీ, భూపాలపల్లి.

## నిందితుల వివరాలు

A1 – రేణికుంట్ల సంజీవ్ s/o: సాంబయ్య వయస్సు: 36 సం.. కులం : మాదిగ వృత్తి : కిరాణం షాప్, r/o: భూపాల్పల్లి ( పాల్గొన్న నేరాల సంఖ్య 10 )
A2 - పింగిలి సేమంత్ @ బబ్లూ s/o: సదానంద్, వయస్సు: 22 సం.., కులం : మాదిగ, వృత్తి : కూలీ, r/o: భూపాల్పల్లి
A3 - మోరే కుమార్ s/o: వెంకటైయా, వయస్సు: 35 సం.., కులం : మాదిగ, వృత్తి : ప్రైవేట్ జాబ్, r/o: భూపాల్పల్లి ( పాల్గొన్న నేరాల సంఖ్య 7 )
A4 – కొత్తూరి కిరణ్ @ కుమార్ s/o: భద్రయ్య, వయస్సు: 38 సం.., కులం : మాదిగ, వృత్తి : ప్రైవేట్ జాబ్, r/o: భూపాల్పల్లి
A5 - రేణికుంట్ల కొమురయ్య s/o: మధునయ, వయస్సు: 60 సం.., కులం : మాదిగ, వృత్తి : వ్యవసాయం, r/o: భూపాల్పల్లి ( పాల్గొన్న నేరాల సంఖ్య 11 )
A6 - దాసరపు కృష్ణ s/o: రాజయ, వయస్సు: 45 సం.., కులం : మాదిగ, r/o: భూపాల్పల్లి ( పాల్గొన్న నేరాల సంఖ్య 2 )
A7 - రేణికుంట్ల సాంబయ్య s/o: మధునయ, వయస్సు: 56 సం.., కులం : మాదిగ, r/o: భూపాల్పల్లి
( పాల్గొన్న నేరాల సంఖ్య 5 )

**<u>పరారీలో ఉన్న నిందితులు :</u>**

A8 – కొత్త హరీ బాబు s/o: మల్లయా వయస్సు: 44 సం.., కులం : మున్నూరుకాపు , వృత్తి : కాంట్రాక్టొర్, r/o: భూపాల్పల్లి ( పాల్గొన్న నేరాల సంఖ్య 10 )
A9- పుల్లా నరేష్ s/o: సదాయ, వయస్సు: 32 సం.., కులం : మాదిగ, r/o: భూపాల్పల్లి
( పాల్గొన్న నేరాల సంఖ్య 1 )
A10 - పుల్లా సురేష్ s/o: సాంబయ్య, వయస్సు: 35 సం.., కులం : మాదిగ, r/o: భూపాల్పల్లి

మృతుడు రాజలింగమూర్తి మరియు నిందితులకి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న 01 ఎకరం భూమి విషయంలో తగాదా నడుస్తుంది. ఈ విషయంలో ఇరువురు కూడా కోర్టుకు వెళ్లడం జరిగింది నిందితులైన A1 సంజీవ యొక్క కుటుంబ సభ్యుల దగ్గర నుండి మోసపూరితంగా అట్టి భూమిలో నుండి తన పేరు మీదికి కొంత భాగాన్ని రాజలింగం రాయించుకున్నాడని కక్ష పెంచుకొని వారి కుటుంబ సభ్యులు మరియు బంధువులతో తరచుగా రాజలింగమూర్తి ని చంపేస్తేనే మన భూమి మనకు దక్కుతుందని చెప్పేవాడు అందుకోసం సరైన సమయం కోసం వేచి చూస్తున్నానని తన సమీప బంధువులైన లతో చర్చించి వారు కూడా సహాయం చేయాలని కోరినాడు. అందుకుగాను అట్టి భూమి మనమందరం పంచుకుందామని వివరించగా వారు అందుకు ఒప్పుకున్నారు మరియు రాజలింగాన్ని చంపాలన్న తన ప్రణాళికని గతంలో మునిసిపల్ వైస్ చైర్మన్ గా పని చేసిన కొత్త హరిబాబు దగ్గరికి వెళ్లి వివరించగా ఆ నా కొడుకుని చంపేయరా బెయిల్ ఖర్చులు మిగతావి ఏమైనా ఉన్నా నేను చూసుకుంటాను అని అన్నాడు. లాయర్ సంజీవరెడ్డి చనిపోయాక వీడు నా వెంటపడుతున్నాడు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర భూమిని నాకు కాకుండా చేయాలని చూస్తున్నాడు అని చెప్పినాడు. దాదాపు రెండు నెలల క్రితం సంజీవ మరియు మోరే కుమారులు ఇద్దరు కలిసి వరంగల్ లోని కాశీబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు మరియు

ఒక రాడు కొనుగోలు చేసి వాటిని తీసుకొచ్చి సంజీవ ఇంటిదగ్గర దాచిపెట్టుకున్నారు. తేదీ 19.02.2025 రోజున సంజీవ కోర్టులో పేషికి వెళ్లగా అక్కడ రాజలింగమూర్తి కూడా కనబడ్డాడు దాంతో ఇదివరకే చర్చించిన తన బంధుమిత్రులకు ఫోన్ చేసి ఈరోజు ఎలాగైనా రాజలింగమూర్తి ని చంపుదామని వారికి చెప్పాడు అందుకోసం దాసరి కృష్ణ మరియు నరేష్ లకు రాజలింగమూర్తి కదలికలు గమనించి వెంట వస్తూ మాకు సమాచారం ఇవ్వవలసిందిగా సంజీవ కోరినాడు. సంజీవ, కొత్తూరి కిరణ్, మోరే కుమార్ మరియు బబ్లులు ఈ నలుగురు సంజీవ్ ఇంటి దగ్గర దాచిన కత్తులు మరియు రాడులను తీసుకొని వచ్చి మృతుని ఇంటికి సమీపంలో కాపు కాసి రాజలింగం రాక కోసం ఎదురుచూస్తున్నారు. సాయంత్రం అందాజా 06:45 గంటల ప్రాంతంలో రాజలింగం అంబేద్కర్ సెంటర్ దగ్గర నుండి కేర్ మెడికల్ షాప్ నుండి మోటార్ సైకిల్ మీద బయలుదేరి తన ఇంటికి వెళ్తుండగా ఇదే విషయాన్ని దాసరి కృష్ణ, సంజీవ మిగతా వాళ్లకు తెలియజేసినాడు. రాజలింగమూర్తి తన ఇంటికి సమీపం చేరి టర్నింగ్ వద్దకు రాగానే ఒక్కసారిగా బండి కి అడ్డం తిరిగి కళ్ళలో కారం చల్లి అకస్మాత్తుగా దాడి చేసి వారి అప్పటికే వారి వెంట తెచ్చుకున్న కత్తులు మరియు ఇనుప రాడ్డుతో విచక్షణారహితంగా దాడి చేసి పొట్ట భాగంలో కత్తితో పొడవగా తీవ్ర గాయాలతో రాజలింగమూర్తి అక్కడికక్కడే మృతి చెందినాడు అని నిర్ధారించుకొని వెంటనే అక్కడ ఉన్న ప్రజలు గుమికూడగా, ఇట్టి నలుగురు వారు వచ్చినటువంటి మోటార్ సైకిల్ పైన అక్కడి నుండి పరారైనారు, రేణిగుంట్ల సంజీవ మరియు బబ్లు ఇద్దరు ఒకే బైక్ మీద 5 ఇంక్లైన్ మైన్ రోడ్ ద్వారా పరకాల వైపు పారిపోతూ శ్యామ్ నగర్ స్టేజ్ వద్ద చేరుకున్నారు. అక్కడ తన సమీప బంధువు అయినా కల్వాల శ్రీనివాస్ ఆగి ఉండడాన్ని గమనించి తన వద్దకు వెళ్లి తన ఫోన్ స్విచ్ ఆఫ్ అయ్యింది, ఇంటికి కాల్ చేసుకోవాలని శ్రీనివాస్ ఫోన్ తీసుకొని కొత్త హరిబాబుకు కాల్ చేసి మాట్లాడినాడు. భయంతో అక్కడి నుండి సంజీవ్ మరియు బబ్లూ పరకాల వైపు వెళ్ళిపోయారు.

హత్య అనంతరం వీరందరు మోటార్ సైకిల్ ల పై అక్కడి నుండి పరారీ అయ్యారు, ఈ రోజు వారందరు 5 ఇంక్లైన్ చెక్ పోస్ట్ సమీపంలో సాయంత్రం 06:30 గంటలకి అందరూ కలుసుకొని డబ్బులు సమకూర్చుకొని పోలీసు వారికి దొరకకుండ ఎక్కడికైనా పారిపోవాలని మాట్లాడుకొను చుండగా, భూపాలపల్లి పోలీస్ వారికి అందిన నమ్మదగిన సమాచారం మేరకు వారందరిని పట్టుకొని విచారించగ నేరాన్ని అంగీకరించి, నేరంలో ఉపయోగించిన కత్తులని, రాడ్ లని, మొబైల్ లని మరియు మోటార్ సైకిల్ లని చూపించగా పోలీసులు పంచుల సమక్షంలో 5 మోటార్ సైకల్ లను, 7 మొబైల్ లను, 2 కత్తులను, 1 ఇనుప రాడ్ ని మరియు నేరం చేసినప్పుడు వాడిన రక్తపు మరకలుగల బట్టలను స్వాదీనం చేసుకొని నిందితులను ఈరోజు అరెస్టు చేసినారు.

పారిపోయిన నిందితులు A8, A9 & A10 పట్టుకోడానికి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ కేసును భూపాలపల్లి ఇన్‌స్పెక్టర్ డి. నరేష్ కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం విజయవంతంగా ఛేదించింది, SP భూపాల్పల్లి గారు ఈ కేస్ ఛేదించిన ఇన్‌స్పెక్టర్ డి. నరేష్ కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం ని ప్రత్యకంగా అభినందించారు.

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్.
భూపాలపల్లి